# చీకటి చినుకులు

ఎ.ఎస్. జగన్నాథశర్మ



పిన్తల్లి ఆ యేడు కాయేడు ఎదిగి నేటికి పద్దెనిమిదేళ్ళ యువకుడయ్యాడు.

పద్దెనిమిదేళ్ళ పిన్తల్లి బలంగా, దుబ్బుగా వుండడు. సన్నగా, పీలగా వుంటాడు. లొత్తలేరిన అల్యూమినియం చిప్పలా వుంటుంది వాడి ముఖం. నవ్వితే పళ్ళన్నీ నిండుగా, అసహ్యంగా కన్పిస్తాయి. చీకేసి విసిరేస్తే, ఎండిపోయిన తాటి టెంకె మీది పీచులా వుంటుంది వాడి జుత్తు. మనిషి గాలిలో తేలిపోయినట్టుగా అడుగులు వేస్తాడు.

అలాగే నడుస్తున్నాడిప్పుడు, సముద్రపుటొడ్డు ఇసుకలో.

వొత్తుగా జల్లు కురుస్తోంది. గాలి వీస్తోంది. చెట్ల ఆకులు వొరుసుకుంటూ కీచు కంఠంలా అరుస్తున్నాయి. సముద్రం హోరు పెద్దగా



వచ్చేవాడు తీస్తోన్న చివరి శ్వాసలా వుంది.

పిస్తల్లికి భయం వేస్తోంది. వాడికి చీకటంటే భయం. సముద్ర మంటే భయం. అందులోని చేప అంటే భయం. శీరావులు అంటే భయం. అతను తాగే మురిగిన సారా అంటే మహాభయం. రగుడీ రాంబాబంటే భయం. అతగాడు మొలచుట్టూ, మునుకుల మీదికి పోసుకున్న గళ్ళలుంగీ అంటే భయం.

చీకటి!

వాడి చేతిలో వున్న హరికెన్ లాంతర్ దీపంలో కిరసనాయిలు అయిపోయినట్టుగా వుంది. వొత్తి కొడిగట్టి కునికిపోతున్నది.

చలి!

చింకి చొక్కా కూడా లేని వాడి శరీరం దానికి వోపలేక

పోతున్నది. వజ వజా వణికి పోతున్నాడు.

వర్షం:

తడిసిపోతున్నాడు.

పద్దెనిమిదేళ్ళ పిన్నల్లి నిలువునా వణికిపోతూ తడిసి పోతున్నాడు. తడిసిపోతూ ఆలోచిస్తున్నాడు. ఆలోచిస్తూ ఏడుస్తున్నాడు. వాడి ఏడుపు ఆ హోరులో, ఆ వర్షంలో, ఆ గాలిలో లంగలు చుట్టుకుపోతూ

వాడి 'అయ్య' చనిపోయాడు. అంటే పిన్నల్లి కడుపులో వుంటూండగానే వాడి అయ్య సముద్రంలో పడి చచ్చిపోయాడు. బయటపడి తరువాత్తరువాత చాలా సార్లు ఏడ్చాడు. వాడి అమ్మ ఎవడితోనో లేచి, విశాఖపట్నం పారిపోయినప్పుడు; వాడిక దిక్కులేనివాడైనప్పుడు; ముష్టి ఎత్తుకుంటే గంజి దొరకనప్పుడు; రాత్రి ఏ

---

పిన్నల్లికి దేవుడు శీరావుల్లా వుండడన్పించింది. వాడికి తెలిసిన దేవుడు వేరు. ఆ దేవుడు మడిగా-ఎత్తుగా కొండమీద కూర్చుంటాడు. అందరిచేతా మొక్కించుకుంటాడు. పళ్ళూ, ప్రసాదాలూ తింటాడు. లోకంమీద వాటిని సినిమాలా సరదాగా చూస్తాడు. శ్రీమహాలక్ష్మితో 'తొక్కుడు బిల్ల' ఆట ఆడుకుంటాడు, తొంగుంటాడు.

---

చచ్చిపోతోంది.

పిన్నల్లి చాలాసార్లు ఏడ్చాడు. ఏడ్చినప్పుడల్లా తను చచ్చేవరకూ ఏడుద్దామనుకుంటాడు. కాని, ఆ ఆకాశం వాడికి కలగటంలేదు. చచ్చేవాళ్ళు చచ్చిపోయి వాడి నోరు నొక్కేస్తున్నారు. చెప్పుకోవల్సింది ఏమిటంటే, వాడు చనిపోయిన వాళ్ళ కోసం ఏడ్వడు. వాడికి ఏడుపు అనేది తెలియకుండానే

అరుగుమీదో నిద్ర పోతూంటే వాడికి తెలివొచ్చి జడుసుకున్నప్పుడు; చీకట్లో కాంతి కిరణంలా మంగప్పను చూసినప్పుడు; మంగప్ప వాడ్ని చేరదీసినప్పుడు; అప్పుడు; ఇప్పుడు; ఎప్పుడూ ఏడుస్తూనే వున్నాడు. పిన్నల్లి ఏకధాటిగా, ఏకధారగా ఏడ్వగలడు.

రెప రెప లాడుతూ అలుక్కుపోతున్నట్టున్న హరికెన్ దీపం

వెలుగులో దూరంగా మనిషి ఆకారం తచ్చాడుతుంటే 'శీరాపు లేటి, అనుకుని నిలదొక్కుకుని నిలబడ్డాడు.

మసక వెల్తురులోని మనిషి ముందుకు వచ్చి బొమ్మర్లాపడి దొర్లిపోయాడు. ఆ వెనుక మరి నలుగురు ఆ దారంబటే వస్తు న్నారు. 'అళ్ళెళ్లేనేటి' అన్పించింది పిన్తల్లికి. అన్పించి, రెండడుగులు వేసి ఆగి, అడిగాడు "మా యప్పో!"

వాళ్ళంతా కాసరబీసర మంటూ ఏదో మాట్లాడి చీదరించుకుంటూ నడిచారు.

మళ్ళీ అడిగాడు-

"మా యప్పో!"

సమాధానం లేదు వాళ్ళ

దగ్గర్నుంచీ.

మళ్ళీ మళ్ళీ అడిగాడు-

"మా యప్పో!"

జవాబులేదు. వాళ్ళు

జారుకుంటున్నారు.

"అప్పా!" అని బెంబేలు పడి కేకేసి, ఏడ్చి పరుగెత్తాడు చీకట్లోకి పిన్తల్లి.

ఆ పరుగు అలా ఇసుక దాటింది. గట్టెక్కింది. అలా అలా పరుగెత్తి కంకరి దిబ్బపైకి ఎగ బ్రాకింది. ఎగబ్రాకి అడుక్కిదిగింది. దిగి, అక్కడి పాకలోనికి పోయి ఆగింది.

పిన్తల్లి చేతిలోని దీపం ఆఖరి సారి అన్నట్టుగా వెలుగు మరకల్ని కొన్నింటిని విరజిమ్మి కునికిసింది. అక్కడ పడ్డ వెలుగు మరకల్లో వాడికి కొన్ని గాజు బుడ్డీలు కన్పిం చాయి.ఇంకెన్నో రొట్టిముక్కలూ, మాంసం ముక్కలూ, బిస్కట్లూ కన్పించాయి.ఇంకా చెదిరిపోయిన మంగప్ప కోక కన్పించింది. కవిలి పోయిన దాని ముఖం కన్పించింది. కదలికలేని దాని శరీరం కన్పిం చింది. 'అప్పా' అంటూ 'గొల్లు' మన్నాడు పిన్తల్లి. కాని, ఏడ్పులేదు. ఇంతకు ముందు ఏడ్చేడ్చి అలసి పోయాడేమో! మరి ఏడ్పు రాలేదు వాడికి. లేక ఏడ్పి లాభం లేదను కున్నాడేమో ఏడుపు మానేశాడు. అయితేవాడికి దుఃఖంవచ్చింది.మన షిని- మనిషిలోని నరనరాల్ని, పేగ పేగునీకదిలించే దుఃఖంమాత్రం వచ్చింది. తరువాత అక్కడికక్కడే చతికిలబడి తల బాదుకున్నాడు తడిసిన మంగప్ప శరీరాన్ని వళ్లో నికి లాక్కుని కూర్చున్నాడు.

వర్షం వస్తూనే వుంది.

చీకటి కురుస్తూనే వుంది.

గాలి వీస్తూనే వుంది.

పిన్తల్లి దుఃఖిస్తూనే వున్నాడు

శీరావులు దగ్గర్లో నక్కివున్న ట్టుగా పరుగుతో పాకలోనికి జొర బడి ఆత్రంగా- "మంగా- మంగా! నాలే మంగప్పా!?" అని కేకేశాడు.

"మంగప్ప మరింక నేదురా!" అన్నాడు పిన్నల్లి శీరావుల గొంతును పసిగట్టి.

"ఎవులు? పిన్నల్లిగా!" అంటూ శీరావులు అగ్గిపెట్టె తీసి వెలి గించాడు.

వెలుగు చార మంగప్ప మీద పేలవంగా పడింది. తరువాత ఆ వెలుగు లేత ఎరుపులో ఆమె శరీరమంతా వ్యాపించింది.

కేకలు పెట్టాడు శీరావులు.

"ఏటేటి? మంగి గుంట సచ్చిం పేట్రా కొంపదీసి?" జలదరింపుగా అడిగాడు.

వులకలేదు పిన్నల్లి.

"ఏట్రా గుంటల్మీదికి! విజివేనేటి? పెతకారీ నంజ కునికీపిందేటి?" ట్టించి అడిగాడు. అతగాడికి అరి కాళ్ళలోంచి వణుకు పుట్టుకొస్తోంది. లబడలేక పోతున్నాడు.

పిన్నల్లికి శీరావులమీద తెగ కోపంగా, కసిగావుంది. ఇదంతా తాగుబోతు నా కొడుకు చిదా ందం' అన్పిస్తోంది వాడికి. లేచి కిని పుంజుకుని శీరావుల్ని ఎడా డా నాలుగు వాయించేసి సముద్రంలోనికి వాణ్ణి నెట్టేయా లన్పిస్తోంది. గొంతు చించుకొని 'బోకరెదవా!' అనగలిగాడు.

చిర్రెత్తు కొచ్చింది శీరావులికి. పిన్నల్లిని లేవదీసి అలా ఇలా అన కుండా చేతికొచ్చిన గుద్దు, కాలి కొచ్చిన తాపూ తన్నాడు. పాకవలకి బంతిలా వాణ్ణి విసిరేసి వెళ్ళి వాడి మీద పడ్డాడు.

పిన్నల్లిగాడికి ప్రాణం పోతు న్నట్టన్పిస్తోంది. శీరావులికి శివ తాండవం చేస్తున్నట్టన్పిస్తోంది.

వురుము వురిమింది!

మెరుపు మెరిసింది!!

పిన్నల్లి కొన ప్రాణంతో వుంటున్నాడనగా వాణ్ణి వదిలేసి ఆదరా బాదరాగా లేచి, పరుగు లంకించు కున్నాడు శ్రీరావులు.

కొంత సేపటికి పిన్నల్లి మంగ ప్పకి దగ్గరిగా....

శీరావులు వాళ్ళిద్దరికీ దూరంగా..

* * *

ఇది జరిగిన రెండ్రోజుల క్రితం—

ఆరోజు —

చిటపటలాడుతూ మొదలై మిట్ట మధ్యాహ్నం వేళకి పెడేళ్.... పేడేళ్.... మంటూ లోకం మీదికి విరుచుకుపడింది ఎండ.

జాలారిపేట ఆ ఎండకు ఇగు

ర్చుకు పోయింది. పేటలోని చంటి పాపలు, ముసలి తల్లులూ ప్రాణాలతో కచాకచీ బాహాబాహీ ముష్టి యుద్ధాలు చేస్తున్నారు. తెగింపు, ఓర్పు లేకపోయింది వాళ్ళకి. చెలియలి కట్ట దగ్గర గాలి గడ్డ కట్టినట్టుగా వుంది. పాపం! పాములకీ, ప్రజలకీ అది కూడ అందటంలేదు.

పిన్తల్లి గదపలో వెళ్ళకిలా శవంలా పడుకున్నాడు. మంగప్ప అవతలి చూరులో గంజి కాస్తోంది. చెమటకి ఆమె వళ్ళంతా తెమడ తెమడగా వుంది. శరీరానికి ఆయిలు రాసుకున్నట్టునావుంది. స్వతహాగా ఆ మనిషి నలుపు- ఈ ఎండలకి మరీ నలుపై కొయ్యబొమ్మలా తయారైంది.

కిర్రు చెప్పుల శబ్దానికి, కనిపించిన గళ్ళ లుంగీకి కళ్ళు ఇంకా పైకెత్తి చూశాడు పిన్తల్లి. గదపలో వున్న వ్యక్తి రగుడీ రాంబాబు. అపర హనుమంతుడిలా కన్పించాడు వాడికి. అతని భుజాల మీద పెణక అవలీలగా లేచిపడ్తోంది. అతని కళ్ళు కోటికరెంటు దీపాలు ఒక్కపెట్టున వెలుగు తున్నట్టుగా వున్నాయి. అతని దాక లాంటి నోటిలో బీడీ ముక్క ఏలికపాము మోస్తరిగావుంది. గర్జించాడు- కాదు మాట్లాడాడు-

"మంగప్పేదిరా?"

"అత్తల గెంజి కాస్తోంది!"

"నువ్వేటి సేత్తున్నావు?"

"కనిపించలే, తొంగొన్నాను."

అని అనలేదు పిన్తల్లి. మూరుకున్నాడు.

"ఎవులేటి?" కొప్పు ముడెట్టుకుంటూ వచ్చింది మంగప్ప. గదపలో వున్న పెనిమిటిని చూసి గతుక్కుమంది. ఒకడుగు వెనక్కి వేసింది.

"ఏలొచ్చినావు?" అడిగింది.

ఆ మాటకు నవ్వాడు రాంబాబు.

ఆ నవ్వుకి భయపడింది మంగప్ప.

"మొగుడు పెళ్ళాంకాడికి, తల్లి కొడుక్కాడికి రాకపోతారటే నంజికానా?" అని ఎవరో కుదిపినట్టుగా నవ్వాడు.

"గెంజిలోకేటి? పిండొడియవా(-పిత్తపరిగిలేపుడా?" అడిగాడు.

మాటలు కలుపుదామని అతని తాపత్రయం. మాటల్ని కదలనియ్యట్లేదు ఆమె. వున్నట్టుండి ఒకేసారి రంగంలోనికి దిగిపోయాడు రాంబాబు. మనిషి బిగిసిపోయి అడిగాడు-

"ఈ పాలైనా నిబ్బరంగా కాపురంకావాలా? వొగ్గేమంతావా?"

"నక్కలా కాసుక్కూసునే

రెకం కాన్నేను. అదిగలాగే నువ్వనుకుంతే నాలుగడుగు లేస్తే నయూపై సాకో ముండ"

"అయిపోయిన కాడికి అయిపోనాది. నీ అనుమానవేఁ గాని, మా యప్పగోరి బొబ్బె నన్నొగ్గేసి ఆర్నెల్లయ్యింది. మీ అయ్యా అర్ధాంతరంగా సచ్చిపోనాడు. ఇక పోతే నాకు నువ్వూ, నీకు నేనూ దిక్కు. నిమ్మళంగా ఆలోసించుకో! నాన్నికు కావాలో వొద్దో!"

"ఓ లప్పా మెలిపోతావేటి?" అడిగాడు సిన్తల్లి.

"వుఁవూఁ! వుండిపొద్ది. తోడబుట్టోడివి గదా!" వ్యంగ్యం ధ్వనించింది రాంబాబు గొంతులో. జడుసుకున్నాడు సిన్తల్లి.

"ఏటో సెప్పు గబేల్నా?"

"ఏట్నేదు. నాన్నాను" అంది మంగప్ప గొంతులో స్థిరత్వం లేకపోయినా.

"నిజవేఁ నేటి! ఓల్నియమ్మ. నా కెరికేనే గుడిసేటి. కొండ త్తిన్న నా కొడుక్కి కుడుఁవులేటి అన్నట్టు వీకేటి? నాసైతే ఒక్కణ్ణి. ఈడయితే లెక్కా జమా.

"అయ్యా సచ్చాకనైనా వొచ్చి కాళ్ళట్టుకుని కాపురం కోరుకుంతావనుకున్నాను. ఆడు సచ్చినా నువ్వొరానేదంచే అరదఁవైపోనాది- ఓజనీసు ఎట్టేసావని. అస్సలదీనంతటికీ కారణం ఈ శవంగాడు" అంటూ రాంబాబు సిన్తల్లి పిలక పట్టుకుని ఎత్తాడు. నాలుగు గుఁయ్‌కోలు అంటించాడు. డొక్కలో తంతే గడపవతలికి వెళ్ళి పడ్డాడు. నడుము రక్కుకుపోయింది. లేచి బండబూతులు తిట్టాడు సిన్తల్లి.

చెడ్డకోపంవచ్చింది రాంబాబుకి. గళ్ళ లుంగీకి చేతులు తుడుచుకుని సిన్తల్లి గొంతుముడి పట్టుకున్నాడు. "ఎట్రా కుసాల్! జాతిలేన్నా కొడకా!" అని కాండ్రించి వాడి ముఖంమీద వుమ్మాడు.

ఆ సరికే పాక ముందల్లోనికి వచ్చి వింతగా చూస్తున్నారు జనం- రాంబాబు వీరవిహారాన్ని. 'సిన్తల్లి గాడికి కావల్సిందేలే' అనుకుంటున్నారు కొందరు. 'నేకపోతే మొగుడూ పెళ్ళాంమద్దిన ఈడేల?' అనుకుంటున్నారు మరి కొందరు. 'బక్క మెదవ బెక్కేస్తాడేటి?' అనుమానం వచ్చింది కొందరికి. అలానే అన్పించింది రాంబాబుకి కూడా. కాని, పట్టువదల్లేదు. సిన్తల్లి గుడ్లు వుబికివచ్చి వుబ్బినట్టయినాయి. ముఖమంతా నల్లగా మాడిపోయిన బొబ్బి రేకులా తయారైంది.

ఆందోళన చెందింది మంగప్ప. భరించలేక పోయింది. "అదొన్నాగ్గిరా" అంటూ రాంబాబుమీదపడి గిల్లి, కరిచేస్తోంది. వోడుపుగా తప్పించుకున్నాడు రాంబాబు.

"ఓ లొగ్గిరా గండడా: నీకు దండం పెట్టుకుంటాను" ఏడ్చింది మంగప్ప. వదిలేశాడు రాంబాబు. సిన్తల్లి మొదలంటా నరికిన వెదురు మొక్కలా పడిపోయాడు.

"అడ్డంజకి అలుసివ్వకూడదే" అంటూ అట్నుంచి ఇటు తిరిగాడతను. ఆమె అన్నింటికీ సిద్ధమైనట్టుగా వొళ్ళప్పగించేసింది. కసితీరా తన్నేడు రాంబాబు మంగప్పని. తన్ని—

"ఇనుకో. రెంద్రోల టయాం ఇస్తున్నాను. ఇసాపట్నం నా కాడ కొచ్చేయాల. వొచ్చేటపుడు సిన్న కండీసను. నన్నొగ్గిసి నువ్వెక్కడికి పారొచ్చినప్పుడు మా యప్ప గోరి బొట్టె తెల్లకోక వొట్టుకొచ్చిసినావట. అదొట్టుకుని మరీ రావాల. నేకపోతే శవంగాడ్ని నిన్నూ కలిపి సముద్రంలో తోస్తాను." అని సిన్తల్లి వైపు కళ్ళెర్రజేసి, గళ్ళలుంగీ మునుకల మీదికి ఎగట్టి ఎళ్ళిపోయాడు.

"ఓలమ్మో! గుంటడి గుండెలు ఆర్సుకుపోనాయి!" గాభరా పడి సిన్తల్లిని గడపలోనికిచేర్చి, ముఖం మీద నీళ్ళు జల్లి, వాడికి తెలివొచ్చి "కేవేస్తోందన్న" వరకూ కాసు కూర్చుంది ఏడుస్తూ.

సిన్తల్లి లేచి కూర్చున్నాడు. కసిన్ని నీళ్ళు, కసింత గంజి తాగాడు. గుండెలమీద కొద్దిగా వుమ్మికున్నాడు. గుండెల్నిండా రాసుకున్నాడు. ఇలాఅనబోయాడు-

"మంగప్పా: నా మాటిను. నువ్వు ఇసాపట్నం యెలిపో. రాంబాబన్నతో కొంపలుండు. పిల్లాజెల్లాని కనుక్కో. కుటుంబాన్ని పెద్దది సేస్కో, ఈ సిన్తల్లి శవం గాడ్ని మరిసిపో.

"పుట్టక మునుపే అయ్య పోనాడు. పుట్టినరువాత ఎవుడితోనో అమ్మ లెగిసిపోయింది. గాలికెదిగాను. నీటికి బతికాను. ఇంకా సావొచ్చే వరకూ బతుకుతాను. బతికి నన్నాళ్ళు నిన్ను తలుసుకుంటాను. ఏటనో తెల్సా! మంగప్ప ఎన్నలాంటిదని, దాని మనసొట్టి మట్టి ముద్దని. అన్నెల్లకితం సిన్తల్లిగాడు అనాదని, అప్పుడు అప్పొచ్చి ఆదుకొందని. అప్పుడాడికి నీడంటే తెల్సిందని, నిద్దరంటే తెల్సిందనీ, తెలిసి తొంగొంటున్న యేళకి వరదొచ్చిందని, ఆ వరదకి నువ్వో గట్టు నీనో

గట్టు ఈడిపోయా(వని, చీలి పోయా(వని...."

విచిత్రం. ఇవేవీ అన్లేదు పిన్తల్లి. మంగప్పను వాటేసుకుని ఏద్చేశాడు.

ఆ దృశ్యాన్ని చూసిన ప్రజా పీకం చీదరించుకుని, 'ఛీ' అని తుమ్ముకుంది. కలుగుల్లోంచి ఎలుక లొచ్చినట్లుగా గడపల్లోంచి చిన్నా, పెద్దా జనం ఎండలోకి దిగి- తీర్మానం చేసినట్టుగా, "మంగప్ప మొగుడింటికి యెళిపోవాలంది."

"నేనెల్లను" అన్న మంగప్పను సామ దాన భేద దండోపాయ లతో మెడలు వంచి మరీ వొప్పించింది.

మంగప్ప మొగుడి కాడకి ఇసా పట్నం ఎలిపోద్ది అనగానే శీరావులి కూట్లో బుగ్గివడ్డట్టయ్యింది. నెత్తీ నోరు బాదుకున్నాడు.

"ఏటేటి నిజవే( నేటి! ఇక్కడి బంగారున్నాటి బిజినీసు వొగ్గీసి, పాపింజిర్లొన్నగ్గీసి అక్కడికెళ్తే ఎంద్రికాయలు కూడ వొల్లవు నిన్ను" అని అడిగినట్టు అనేశాడు.

మంగప్ప వూరుకుంది.

పిన్తల్లిగాడికిదేం పట్టనట్టు మునుకల్లో బుర్ర దూర్చి కూర్చున్నాడు. అలా, వాడి వాలకం చూస్తుంటే, శీరావులికి చిరాగ్గావుంది.

"ఏటో నీ యవ్వారం నా కరద( కావట్లేదు. అయిగ్లానోళ్ళు ఎగ బడ్తున్న టయాంకి పుసికీస్తున్నావు" అన్నాడు.

అప్పటికే ఏవ(న్లేదు ఆమె. శీరావులు ఇంకేదో అనబోతుంటే అంది- "దిక్కు నేదు. దివాణం నేదు. గొంతులోనికి కసిన్ని నీళ్ళు నేవు. సచ్చేసావు సత్తుంటే- సేర దీసి కాపాడ్నావు. నువింత బువ్వె ట్నావు. నీ సాయం జలమ జల్మలకీ మరిసిపోన్లే.

"బలవి(చ్చిన మందుని, బతు కిచ్చిన మడిసినీ మరిసిపోతే ఆడు మాన్తో సమానం. మొగుడు కొంపలో ముండ నెచ్చుకునుంటే- ఆడంటే గిట్టక ఇక్కడికి అయ్యా కాడికి పారొచ్చినాను. నీ నొచ్చిన మూర్దోలకే అయ్యాని అమ్మోరు పొట్ట నెట్టుకుంది. దానా దీనా పితికి పోయిన్నాకు పిన్తల్లిగాడి మాట సాయం దొరికింది. ఇద్దరం సేరి ఓ పంచన్నేరాం. వుడుకుడుకు అంబలి ఆడికీ నాకు పరవా(న్న మన్పించింది. దాని కోసరం- ఆకలి కోసరం నిన్ను ఆసిరయించాను. అంతేగాని, నీను పతిత్తకాను!" అంది.

బొమ్మల్లా నేల మీద పడి ఏడ్చింది.

"నువ్వు దేవుడ్లాటోడివి. నీ కాళ్లొట్టుకుంటాను. నా కాపరం నిలబెట్టు. పిన్నల్లిగాడ్ని కాపాడు." అని శిరావులి కాళ్ళకు, చుట్టుకు పోయింది మంగప్ప. శిరావులు కరిగిపోయాడు.

పిన్నల్లికి దేవుడు శిరావుల్లా వుండడన్పించింది. వాడికి తెలిసిన దేవుడు వేరు. ఆ దేవుడు మడిగా-ఎత్తుగా కొండమీద కూర్చుంటాడు. అందరి చేతా మొక్కించుకుంటాడు. పళ్ళూ, ప్రసాదాలూ తింటాడు. లోకం మీద జరుగుతున్న వాటిని సినిమాలా సరదాగా చూస్తాడు. శ్రీ మహాలక్ష్మితో 'తొక్కుడు బిళ్ల' ఆట ఆడుకుంటాడు, తొంగుంటాడు.

"నే నీడకి పారొచ్చినేళ మా యజమాని ముండ తాలూకా తెల్ల కోక వొట్టుకొచ్చేసి వాడీపి నాను. అదిప్పుడ్నే నొట్టికెల్లాల. నువ్వే దిక్కు. కిష్ణ బగవంతుడ్లాటోడివి, అన్నయలాటోడివి. కోక కట్టబెట్టి నన్నంపు." భారాన్ని ప్రోకరు శిరావుల మీద మోపి వేసుకుంది.

"అనాగేనే" అనగలిగాడు.

శిరావులి కళ్ళల్లో హఠాత్తుగా నీళ్లు సుళ్లు తిరిగాయి. అప్రయత్నంగా అతని రెండు చేతులూ మంగప్పని దగ్గరగా తీసుకున్నాయి. —"ఎర్రి బేపి" అన్నాడు అస్పష్టంగా. తలెత్తి అతని కళ్ళల్లోనికి చూసిందామె.

"ఎట్టా శిరావులూ! నువ్వేడుత్తున్నావా!?" అంది.

"ఆఁ!"

"ఇదేట్టా సిత్రంగా వుంది. మగ మారాజు ఏడ్డవేట్రా?"

"ఆడు మాత్రం మడిసికాడేటి?"

"ఆడికేఁ పులి"

"ఆఁ! పులే! నువ్వూ, నీలాంటోళ్లూ వున్న ఈ నోకం వున్నంత కాలం ఆడుపులే! ఎందుకో తెల్సా? మీరంతా ఎర్రికుట్టెలు, కుక్కలూ కాబట్టి. ఎప్పుడైనా ఒకేసారి మీరంతా ఆడి మీద బడి ఎదురుగ్గా నిలబడితే ఆడు పిల్లి, నల్లపిల్లి. దొంగపిల్లి." ఆవేశంతో అన్నాడు శిరావులు.

"ఓలమ్మో- ఓలమ్మో!"

"ఏటే! యిసిత్రంగా మాట్లాడుతున్నానను కుంటున్నావేటి? అవునే! నిజం సెప్పేస్తున్నాను. ఈయేళ ఈ నిమిసం నీక్కచ్చా మాట్లాడేస్తాను. మీరంతా నాలాటోళ్లు పెంచేసుకుంటున్న కుక్కలే. పెంపకం కాబట్టి నీను నీకు ఎంగి-లిస్తరాకులో ఇంత కూడెడతాను. ఎండిన బొవిఁకెడతాను. నువ్వు తిన్న పాపానికి రేత్రేళ నాక్కా-

ఎలా. కొంపలో గిన్నీ ముంతా వొట్టికెళిపోకుండా, నా కునుకు సెడిపోకుండా. ఇదిగిందులో ఒకడు సేసిన పుణ్యం- ఇంకోడు సేసిన పాపమేటో నాక్కానిపించవే!"

"ఏటేటి?" అన్నట్టుగా అతని వైపు సూస్తోంది మంగప్ప.

"అవునే. మరింక అరదంవై య్యిందా? మగోడు దేవుడూ కాడు, మారాజూ కాడు. నువ్వీడకు రాన ప్పుడు- బ్రస్టాండుకాడ జేబిలు కొట్టు కొని- ఇంకా తోటోళ్ళకి సేపలమ్మ కంలో టోకరుగా పన్నేపి టీ నీళ్ళు తాగి, తొంగొండే వాణ్ణి. ఇప్పుడీ్న పరమాన ఇంత గంజి తాగు తున్నాను. రెండు మెతుకులు కతుకుతున్నాను. లేచి తిరుగు తున్నాను. - ఇది నీ బిచ్చ! నువ్వె ట్టిన బిచ్చ. శీరావులుగాడు సెక్ర వర్తి కాడు, సెతకార్నాకొడుకూ కాడు .ఆడూమడిసే. అందుకే ఏడు స్తున్నాడు. నువ్వెలిపోయి సరువాత ఆడికి దిక్కేటని ఏడుస్తున్నాడు. ఆడికి బతుకుమీద బయంవేసి ఏడు స్తున్నాడు. అంతే!" దీర్ఘంగా నిట్టూర్చాడు. బాధరెతా వెళ్ళ గక్కేసుకున్నాడు శీరావులు. గుండెల్లోని బాధని ఎవరో చేదస్తో తోడేసినట్టు తేలిక పడిపోయాడు.

* * *

తర్వాత—

ఈ రోజు వుదయం:

శీరావులు అదరాబాదరాగా పేట లోకి పరుగెత్తుకొచ్చి మంగప్పకి ఓ విషయం చెప్పాడు.

మంగప్ప ముందు కాదంది. తర్వాత పరిస్థితులకు తలొగ్గి "సరే" నంది, పి స్తల్లి 'ఏటేట'ని అడిగాడు.

"ఏల్లేదుర్రా! ఇజీనారం సావు కారి బాబులైదుగురు యీ వూరొ చ్చినారు. గుంటలు పికపికలాడ్తూ దొరస్తాగున్నారు. సేతిలకి వుంగ రోలు, వాసీలు.... ఆలేసం సూస్తే బాగా వున్నోళ్ళే. యమార్జంటుగా పిల్ల కావాలంటున్నారు. అదెలా గున్నా పర్నేదట. ఆడదైతే సాలం టున్నారు. రేతిరికి 'మీ యప్పని వొట్టికెళదావంని.... బుర్రకి పది నోటు పడతది. ఇంకా ఆళ్లు మత్తులో వున్నప్పుడు మన సేతి సిటకా ఏదైనా కదిత్తే మన అదు రుట్టమే! మంగప్పకి తెల్లకోక కొనొచ్చు, నీకు సెడ్డీ సొక్కా కుట్టిం చొచ్చు, నా నేవోం కుండడు కల్లు తాగొచ్చు. ముగ్గురమీం రోజు సం బరం చేసుకో వచ్చు. సెక్కాలి గింతలాట ఆడొచ్చు." అంటూ విషయమంతా వివరంగా చెప్ప లేదు. పి స్తల్లి అడిగిన దానికి నవ్వే శాడు, నవ్వి-

"జ్వరమొచ్చింది. అయిదు గుడు మడుసుల్ది" అన్నాడు. అంటూ శవం గాడ్ని ఎత్తుకుని గిరగిరా తిప్పేశాడు. వాడికీ నవ్వొచ్చింది. గుండెల్నిండా, గొంతు నిండా నవ్వుతున్నాడు సిన్తల్లి. ఆ నవ్వుకి వాడికి వూపిరాడ్డం లేదు. కళ్ళల్లో నీళ్లు తిరుగుతున్నాయి.

"ఒరే శీరావులూ! ఆడ్ని దించీరా! గుండెడికి తల తిరుగుతున్నట్టుగా వుంది." అంది మంగప్ప.

వాడ్ని జాగ్రత్తగా క్రిందికి దించాడు. దించి- తలమీద ముద్దు పెట్టుకున్నాడు. వీపు మీద ఆప్యాయంగా చరిచాడు.

"మరెళ్తానయితే" అని వెళ్ళిపోయాడు శీరావులు.

సిన్తల్లికి. ఎందుకో సరదాగా వుంది. లేచి గెంతాలన్పిస్తోంది. అప్పుడెప్పుడో వచ్చే జాతర ఇప్పుడొస్తే బాగుణ్ణన్పిస్తోంది. వాడ్ని చూస్తూంటే మరిగప్పకి కూడ అలానే అన్పిస్తోంది. వాడి చేతులు పట్టుకుని 'ఉప్పుల గుప్ప' తిరిగింది. క్షణం 'చెమ్మ చెక్క' ఆడింది. నిముషం సేపు గుర్తొచ్చిన పదాన్ని పాడింది. ఆ పైన గంటలగ్గంటలు ఏడ్చింది— సిన్తల్లి కోసమై వాడు చూడకుండా.

తను సిన్తల్లికి దూరమైతే వాడి అలనాపాలనా ఎవరు చూస్తారన్నది మంగప్పకి భయం. శవం గాడంటే పేటలో ఎవ్వరికీ పడదు. వాడ్ని చంపేస్తారేమోనని, పెద్ద భయం అదీ!

ఆరోజు రాత్రి చీకటితో విచ్చుకుంది. చలితో ముడుచుకుంది. వర్షానికి తడిసింది.

అంత రాత్రప్పుడు షావుకారి బాబుల సరదా, చిరుతపులుల వేటలా తయారైంది. చురకత్తుల పోటీలా తయారైంది. ఫలితంగా మంగప్పను బలిగొంది.

ఇది ఇలా జరుగుతుందని సిన్తల్లికి తెలియదు, అనుమానం కూడ రాలేదు. కాని ఎందుకో భయం వేసింది. "అప్ప ఈ టయాంకి వొచ్చియాల" అన్పించింది. అన్పించి, హరికెన్ లాంతరు దీపం వెలిగించి, చలిలో- వర్షంలో- సముద్రం వైపు బయల్దేరాడు. కొంత సేపు నడిచాడు. ఇంకొంచెం సేపట్లోనే పరుగెత్తాడు.

ఆ పరుగు అలా ఇసుక దాటింది, గట్టెక్కింది. అలా అలా పరుగెత్తి కంకరి దిబ్బపైకి ఎగబ్రాకింది. ఎగబ్రాకి అడుక్కి దిగింది. దిగి, అక్కడి పాకలోనికి పోయి ఆగింది.

అంతే!!.... *